క్లుప్తంగా

దరఖాస్తు గడువు పొడిగింపు

మొయినాబాద్: సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాలల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తు గడువును ఈ నెల 20 వరకు పొడిగించినట్లు రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ప్రాంతీయ సమన్వయాధికారి శారద వెంకటేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ప్రవేశ దరఖాస్తులకు 15వరకే గడువు ఉండటంతో దాన్ని జనవరి 20 వరకు పొడిగించారని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

మత సామరస్యానికి ప్రతీక ఉర్సు

జిల్లా సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి రాఘవరెడ్డి


బాకారంలో ఉర్సులో పాల్గొన్న రాఘవరెడ్డి

మొయినాబాద్‌రూరల్: మత సామరస్యానికి ఉర్సు ప్రతీకని జిల్లా సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి, బాకారం సర్పంచ్ కొత్తపల్లి రాఘవరెడ్డి అన్నారు. మండల పరిధిలోని బాకారంలో నిర్వహించిన ఉర్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. కులమతాలకు అతీతంగా హిందు, ముస్లిం తేడా లేకుండా ఉర్సు జరుపుకోవడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు.

కొనసాగుతున్న జాతర


జాతరకు విచ్చేసిన భక్త జనం

కొందుర్గు: సంజీవపురం చింతల్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వరస్వామి జాతర కొనసాగుతుంది. సోమవారం శకటోత్సవాలు, మంగళవారం స్వామివారి కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగుల రాట్నం, జాయింట్ వీల్, వీల్ చైర్‌లలో చిన్నారులు సరదాగా గడిపారు. బుధవారం మైసమ్మ దేవతకు బోనాలు, గురువారం భజనలు, అన్నదానం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఇబ్రహీంపట్నం: విద్యుత్ సరాఫరాలో బుధవారం అంతరాయం ఉంటుందని ఇబ్రహీంపట్నం సబ్‌స్టేషన్ ఏఈ శ్రీనివాస్‌రావు తెలిపారు. ఇబ్రహీంపట్నం టౌన్ గురునానక్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, అక్టోపస్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. గురునానక్ కళాశాల, ఖానాపూర్, ఆగాపల్లి క్రషర్, ఆయిల్ మిల్లుతోపాటు ఎన్ఎస్‌జీ, అక్టోపస్, వినోబానగర్ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు. అదేవిధంగా దండుమైలారం ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, ముకునూర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు విద్యుత్ సరాఫరాను నిలిపివేస్తున్నట్లు చెప్పారు. విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తగులుతుండటంతో వాటిని తొలగించేందుకు ఆయా సమయాల్లో విద్యుత్ సరాఫరాను బంద్ పెడుతున్నట్లు ఏఈ వెల్లడించారు.

తుర్కయంజాల్‌లో

తుర్కయంజాల్: తుర్కయంజాల్ సబ్‌స్టేషన్ పరిధి గ్రీన్ ఫీల్డ్ ఫీడర్ మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నాదర్‌గుల్‌లోని కురుమల్‌గూడ, రాజీవ్‌గృహకల్పతో పాటు, తుర్కయంజాల్‌లోని కుర్మ గూడలో మధ్యాహ్నం 2 గంటల నుంచి 4వరకు ఇండస్ట్రీయల్ ఫీడర్ మరమ్మతుల కారణంగా నాదర్‌గుల్ ఇండస్ట్రీయల్ ఏరియాలో విద్యుత్ నిలిపివేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

యాచారంలో

యాచారం: విద్యుత్ లైన్‌లో మరమ్మతుల కారణంగా తాడిపర్తి పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు ఏఈ సందీప్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటలకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి వినతి

కడ్తాల్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మంగళవారం హైదరాబాద్‌లో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కడ్తాల్ మండలంలో భూ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాటి పరిష్కారానికి కృషి చేయాలని మంత్రిని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు నర్సింహ, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేశ్, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, నాయకులు లక్ష్మయ్య, బీచ్యానాయక్, మల్లేశ్‌గౌడ్, రాంచందర్‌నాయక్ పాల్గొన్నారు.

సంక్రాంతి సంబురం

ప్రతి ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు, హరిదాసుల కీర్తనలు, బంధుమిత్రుల రాకపోకలు, నోరూరించే వంటకాలు, ఆటపాటల మధ్య సంక్రాంతి వేడుకలను జిల్లా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మూడు రోజుల పాటు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్న ఈ వేడుకల్లో సంస్కృతి, సంప్రదాయాలు వెల్లివిరిశాయి. మంగళవారం కనుమ పండుగ జరుపుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్


మొయినాబాద్‌రూరల్: అమ్డాపూర్‌లో గొబ్బెమ్మ పెడుతున్న మహిళలు


చేవెళ్లలో ముగ్గు వేస్తున్న మహిళ


షాద్‌నగర్: ముగ్గు వేస్తున్న చిన్నారి


మొయినాబాద్: పతంగులు ఎగురవేస్తున్న యువకులు, పిల్లలు


షాద్‌నగర్: కంసాన్‌పల్లిలో ఎడ్లబండిపై ఊరేగుతున్న గ్రామస్తులు


షాబాద్‌లో ఇంటి ముందు ముగ్గు వేస్తున్న యువతి


కొందుర్గు: తుమ్మలపల్లిలో ముగ్గులు వేస్తున్న యువతులు

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత


మొయినాబాద్‌రూరల్: మాట్లాడుతున్న ఏసీపీ ప్రశాంత్‌రెడ్డి

మొయినాబాద్‌రూరల్: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షురాలు మంజులారవియాదవ్ అన్నారు. మంగళవారం హిమాయత్‌నగర్ సమీపంలోని గండిపేట కట్టమైసమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులందరు కలిసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పండుగలను అందరు కలిసి జరుపుకుంటేనే ఆనందంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్యామ్‌రావు, కాంగ్రెస్ మండల నాయకుడు బిస నర్సింహ్మా, వివిధ గ్రామాల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

అజీజ్‌నగర్‌లో..

ప్రజలందరు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో బోనాలు జరుపుకోవాలని చేవెళ్ల ఏసీపీ ప్రశాంత్ రెడ్డి అన్నారు. అజీజ్‌నగర్‌లో పోచమ్మ, అమ్మబాయమ్మ బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాడి పెద్దరాంరెడ్డి, ఏసీపీ మాట్లాడారు. బోనాల ఉత్సవాలను అందరు కలిసిమెలిసి జరుపుకోవాలని వారు సూచించారు. సర్పంచ్ సంధ్యాశ్రీశైలం, ఉపసర్పంచ్ అల్లం శ్రీనివాస్ రెడ్డి, మొయినాబాద్ సీఐ పవన్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ కిషన్‌సింగ్, ఏఎస్ఐ శివారెడ్డి, మాజీ ఎంపీటీసీ మాణిక్‌రెడ్డి, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.


గండిపేట కట్టమైసమ్మకు బోనాలు సమర్పిస్తున్న భక్తులు

సర్దార్‌నగర్ పశువుల మార్కెట్‌తో మంచి ఆదాయం


మార్కెట్‌ను పరిశీలిస్తున్న మాజీ హోంమంత్రి మహమూద్‌అలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరు నర్సింగ్‌రావు, కార్యదర్శి సుజాత

మాజీ హోంమంత్రి మహమూద్‌అలీ

షాబాద్: పశువుల సంతతో మార్కెట్‌కు మంచి ఆదాయం వస్తుందని మాజీ హోంమంత్రి మహమూద్‌అలీ పేర్కొన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని సర్దార్‌నగర్ పశువుల మార్కెట్ సంతను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పశువులు కొనుగోలు నిమిత్తం మార్కెట్‌కు వచ్చినట్లు మహమూద్‌అలీ తెలిపారు. కనుమ పండుగ సందర్భంగా పశువులు తక్కువగా వచ్చాయని అధికారులు మహమూద్‌అలీతో చెప్పారు. దీంతో తను పశువులను కొనలేదని, మళ్లీ ఒకసారి వచ్చి పాడి పశువులను కొనుగోలు చేస్తానన్నారు. ఆయన వెంట సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరు నర్సింగ్‌రావు, కార్యదర్శి సుజాత, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడులకు పూర్వ వైభవం తెస్తాం

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

మొయినాబాద్‌రూరల్: రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం రాష్ట్ర ఎస్టీఎఫ్ అధ్యక్షుడు పోచయ్య, మొయినాబాద్ మండల ఉపాధ్యాయులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నూతన సంవత్సర ఎస్టీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం కోసం అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో, సమస్యల పరిష్కారంలో నిరంతరం అందరితో కలిసి సమన్వయంతో కొనసాగుతామన్నారు. ఎస్టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు, అధ్యక్షుడు పోచయ్య భట్టి విక్రమార్కను సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన సీపీఎస్ రద్దు, 317 జీవో బాధితుల సమస్యల పరిష్కారం, పెండింగ్ బిల్లులను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని ఆయా జిల్లాల అధ్యక్షులు, మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

సురంగల్‌లో ముగ్గుల పోటీలు


ముగ్గులు వేస్తున్న మహిళలు

మొయినాబాద్: సంక్రాంతి పురస్కరించుకుని మండల పరిధిలోని సురంగల్‌లో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. సురంగల్ శివాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు బహుమతులు అందజేశారు.

రాష్ట్ర ఏర్పాటులో జైపాల్‌రెడ్డి పాత్ర కీలకం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కేంద్ర మాజీ మంత్రి ఎస్ జైపాల్‌రెడ్డి కీలకంగా వ్యవహరించారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. హైదరాబాద్‌లోని నెక్లెస్‌రోడ్డులో స్ఫూర్తి స్థల్ వద్ద జైపాల్‌రెడ్డి జయంతిని కాంగ్రెస్ ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా మంగళవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటు పలువురు నేతలు తరలి వెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుంచి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని విద్యార్థి దశ నుంచి అంచలంచలుగా జైపాల్‌రెడ్డి ఎదిగారని గుర్తు చేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో జైపాల్‌రెడ్డి చేసిన కృషి మరువలేనిదన్నారు. మాజీ జెడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

అర్హులకు పథకాలు ఇవ్వాలని అభ్యర్థన

కడ్తాల్: రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను మంగళవారం హైదరాబాద్‌లో రేవంత్ మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆసీఫ్‌అలీ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమానికి సంబంధించిన ఆరు గ్యారంటీ స్కీంలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని స్పీకర్‌ను కోరారు.


పుష్పగుచ్ఛం ఇస్తున్న ఆసీఫ్‌అలీ

అయోధ్యలో ప్రత్యేక పూజలు

తలకొండపల్లి: అయోధ్యలో ఈ నెల 22న శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ ఉన్నందున జిల్లా అంతా రామమయం అయిందని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు దుగ్గపురం తిరుపతి అన్నారు. మండల కేంద్రంలో ఆయన మంగళవారం మాట్లాడారు. ధర్మానికి, నిష్పక్షపాత పాలనకు రాముడు ప్రతీకగా నిలిచారన్నారు. రామరాజ్యం మనందరికీ ఆదర్శప్రాయమన్నారు. అయోధ్యలో ప్రత్యేక పూజలు జరగనున్నాయన్నారు.

రైతుబంధు నగదు జమ చేయాలి

యాచారం: యాసంగి ప్రారంభమైన రైతుబంధు నగదు ఇంకా జమ కాలేదని, ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని సీపీఎం కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆయన మంగళవారం మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రైతుబంధు డబ్బులు జమ చేయాలని సూచించారు. పెట్టుబడులకు నిధులు లేక రైతులు అప్పులు చేసే అవకాశం ఉందన్నారు. వ్యవసాయ పంటల రుణాలకు కూడా రూ.2 లక్షల వరకు మాఫీ చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

కల్యాణం.. కమనీయం


స్వామి వారి పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు

కడ్తాల్: మండలంలోని మక్తమాదారంలో శ్రీ రుక్మిణీ సత్యభామ వేణుగోపాలస్వామి ఆలయంలో గోదారంగనాథస్వామి కల్యాణ మహోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాల నడుమ ఆలయంలోని కల్యాణ మండప వేదికపై క్రతువును జరిపించారు. పండితులు వింజమూరు రామానుజాచార్యుల బృందం వేదమంత్రోచ్ఛరణల మధ్య కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మంగళవారం స్వామివారి పల్లకీ సేవ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు నర్సింహ, పండితులు ఆదిత్యాచార్యులు, రంగాచార్యులు, చక్రవర్తి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



క్రీడల్లో గెలుపోటములు సహజం

మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి



షాద్‌నగర్: విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి

షాద్‌నగర్: క్రీడల్లో గెలుపోటములు సహజమని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని దూసకల్‌లో నిర్వహించిన డీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి హాజరై విజేతలకు ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా ధృడంగా ఉండొచ్చన్నారు. యువత క్రీడల్లో రాణించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ ప్రతాప్ లింగం, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీటీసీ కావలి శ్రీశైలం, రాజు, చందు, తదితరులు పాల్గొన్నారు.

లింగారెడ్డిగూడలో..

మండల పరిధిలోని లింగారెడ్డిగూడలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి హాజరై ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేశ్, మల్లేశ్ యాదవ్, సురేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ రూరల్‌లో..

షాద్‌నగర్ రూరల్: సంక్రాంతి పురస్కరించుకొని ఎలికట్ట గ్రామంలో వార్డు సభ్యుడు నారం శ్రీపాద రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. గెలుపొందిన జట్టుకు ట్రోఫీ అందజేశారు. నారం కృపాదరెడ్డి, రాజేష్‌గౌడ్, కార్తీక్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్/చేవెళ్లలో..

మొయినాబాద్/చేవెళ్ల: క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని రేగడి ఘనాపూర్‌లో ప్రభుత్వ ఉద్యోగులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు సీఐ బహుమతి ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ తమ ఖాళీ సమయంలో ఆటలు ఆడాలన్నారు.

కేశంపేటలో..

కేశంపేట: మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను గ్రామస్తుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేశ్ యాదవ్ నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ఎస్ఐ వరప్రసాద్ బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలన్నారు.

పాపిరెడ్డిగూడలో...

మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన వారికి ఉప సర్పంచ్ అబ్బి సుందరయ్య బహుమతులు అందించారు. ఆయా కార్యక్రమాల్లో అల్లు శ్రీధర్‌రెడ్డి, నర్సింలు, శంకరయ్య, రాఘవేందర్, దేవేందర్, రమేశ్, నరేందర్‌జీ, వీరేశ్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో..

కొత్తూరు: క్రీడల్లో రాణిస్తే విద్యార్థులు, యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కొత్తూరు ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి అన్నారు. మల్లాపూర్‌తండాలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ క్రీడలతో స్నేహభావం పెరుగుతుందన్నారు. రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. సర్పంచ్ రవినాయక్, ఉప సర్పంచ్ దశరథ్, లక్ష్మణ్‌నాయక్, జయేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


కొత్తూరు: విజేతలతో ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి


చేవెళ్ల: రేగడి ఘనాపూర్‌లో సీఐ లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ నిర్వాహకులు


షాబాద్‌లో బహుమతులు అందజేస్తున్న శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ బోకుల లింగం

కొందుర్గు: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎస్ఐ కృష్ణయ్య సూచించారు. పర్వతాపూర్‌లో నిర్వహించిన పీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది. మల్లేష్ గౌడ్, అశోక్, వెంకట్ గౌడ్, పాల్గొన్నారు.

షాబాద్‌లో..

షాబాద్: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తమ వంతు కృషి చేస్తామని టీఎల్ఎఫ్ లీగల్ అడ్వయిజర్ పీసరి సతీష్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. దామర్లపల్లి గ్రామంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు దామర్లపల్లి సర్పంచ్ బోకుల లింగంతో కలిసి వారు బహుమతులు అందజేశారు. షబ్బీర్‌అలీ, భీమ్లానాయక్, దయాకర్‌చారి, కృష్ణచారి, రవీందర్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

అంతారంలో..

అంతారం గ్రామంలో కీర్తిశేషులు గొల్ల బాలకృష్ణ స్మారకార్థం వాలీబాల్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. బుచ్చయ్య, జంగయ్య, బాల్‌రాజ్, పద్మారావు, అనంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.